సూర్య www.suryaa.com 17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శనివారం 27, జనవరి 2024 పేజీలు - 8

# బెటాలియన్ సమస్యలను పరిష్కరిస్తాం

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ జిల్లా, అన్నెపర్తి గ్రామం 12 బెటాలియన్ లో జరిగిన గణతంత్ర వేడుకల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. బెటాలియన్ పోలీస్ అధికారులు గౌరవవందనం చేసి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం ఉత్తమ పనితీరు కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఉత్కృష్ట సేవా, కఠిన సేవ, ఉత్తమ సేవ పథకాలతో పాటు ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం మాట్లాడిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి... అలుపు లేకుండా, సెలవు లేకుండా ప్రజల కోసం పోలీసులు నిరంతరం రక్షణగా ఉంటారని, అట్లాంటి పోలీసు సిబ్బంది, వారి కుటుంబాలు బావుండాలని అన్నారు. నేను ఒక మంత్రిగా కాకుండా ఒక స్నేహితునిగా మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని తెలిపారు. బెటాలియన్ పరిధిలో ఉన్న రోడ్డు సమస్యల గురించి అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, తక్షణం 70 లక్షల అంచనా కలిగిన పనులను అప్పటికి అప్పుడే మంజూరీ చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాబోయే నెల రోజుల్లో రోడ్డు పనులను పూర్తి చేసి తానే స్వయంగా ప్రారంభిస్తానని ప్రకటించారు. మంత్రి తక్షణ స్పందన పట్ల పోలీసు అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో రోజులుగా అనేక మంది నాయకులకు విన్నవించినా తీరని సమస్యను 10 నిమిషాల్లో పరిష్కరించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో కామాండెంట్ ఎన్.వి. సత్య శ్రీనివాస్, అడిషనల్ కామాండెంట్ తిరుపతి, చంద్రశేఖర్, ఉదయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# “సూర్య” దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : సూర్య దినపత్రిక 2024 నూతన క్యాలెండర్ ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ప్రారంభించినారు. శుక్రవారం మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన రిటైర్డ్ ఉద్యోగుల సంఘం పితామహుని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడిన తదనంతరం ప్రారంభించినారు. ఈ సందర్భంగా అతడు మాట్లాడుతూ సూర్య దినపత్రిక గత 17 సంవత్సరాలుగా ప్రజల మన్ననలను పొందుతున్న పత్రికని కొనియాడినారు. పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తాయి అన్నారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల గురించి ప్రజలకు తెలియజేయడం, ప్రభుత్వ నిర్ణయాల పట్ల ప్రజల స్పందన ను ప్రభుత్వానికి అందించడంలో వారధిగా వ్యవహరించి సమర్థవంతమైన పాలనకు తోడ్పడుతాయని అన్నారు. కార్యక్రమంలో సూర్య దిన పత్రిక విలేఖరి పల్లా సత్యనారాయణ, విలేఖరి గుండగాని రాము, స్థానిక సర్పంచ్ సంకినేని స్వరూప రవీందర్రావు, తిరుమల ప్రగడ కిషన్ రావు, రిటైర్డ్ ఉద్యోగులు ఓరుగంటి సత్యనారాయణ, పాలవరపు సంతోష్, పులుసు వెంకటయ్య, కుంచాల కృష్ణారెడ్డి, తాళ్లపెల్లి యాదగిరి, సుధగాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

8లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## అభివృద్ధి ఫలాలు సామాన్యులకు అందేలా.... అధికారులు పని చేయాలి....

### కలెక్టర్ హరి చందన దాసరి





నల్లగొండ జిల్లా బ్యూరో

జిల్లాలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం జరిగాయి. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ హరి చందన దాసరి జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆమె మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజలకు అందించే ఫలాలు అందరికీ అందేలా జిల్లా యంత్రాంగం పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. నూతనంగా కొలువుదీరిన ప్రభుత్వం రెండు నెలల్లోనే రెండు మానవీయ పథకాలను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఆడబిడ్డలను మహాలక్ష్మిలను చేయాలన్న ప్రభుత్వ ఆలోచన లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించిందన్నారు. ఆర్థిక పురోగతి ని సాధించే లక్ష్యంగా వివిధ పనులకు వెళ్లే వారికి, విద్యార్థులకు, మధ్య తరగతి ప్రజలకు, ట్రాన్స్ జెండర్‌లకు ఈ పథకం ఉపయాగపడుతుందన్నారు. అదే విధంగా రాజీవ్ ఆరోగ్య శ్రీ పేదలకు మెరుగైన వైద్యం సేవలు అందించేందుకు 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకానికి డిసెంబర్ 9 వతేదీన రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయ హస్తం ఆరు గ్యారెంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 6 గ్యారెంటీలలో భాగమైన మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, తదితర



చేయూత పథకాల అమలు కొరకు 5 లక్షల 27 వేల 492 దరఖాస్తులను స్వీకరించి ఆన్ లైన్ లో నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో రైతులకు పంట పెట్టుబడి సాయం కింద 2023-24 యాసంగి సీజన్‌లో 3,12,688 మంది రైతులకు 172కోట్ల 41 లక్షల రూపాయలు పంట పెట్టుబడిగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాల్వ ద్వారా 1లక్ష 46 వేల ఎకరాలకు ఏఎంఆర్ ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్ట్ ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్నామన్నారు. జిల్లా కేంద్రంలో 275కోట్ల రూపాయలతో కొత్త మెడికల్ కాలేజ్ ఏర్పాటుకు భవన నిర్మాణం మంజూరు అయ్యిందని పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో 2లక్షల 29 వేల 838 మంది వ్యవసాయ వినియోగ దారులు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ది పొందుతున్నారన్నారు. దామరచర్ల మండంల వీర్లపాలెం వద్ద 34 వేల 500 కోట్ల రూపాయలతో 4 వేల మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యం తో యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం పనులు 2024 డిసెంబర్ నాటికి మొత్తం 5 యూనిట్లు పూర్తి చేయడానికి పనులు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లాలో అనాథ బాలికలకు 1 కోటి 34 లక్షల రూపాయలతో భవన నిర్మాణానికి నిధులు కేటాయించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. అదే విధంగా వయోవృద్ధుల

మిగతా 3లో

సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని మిర్యాలగూడ రూరల్, మిర్యాలగూడ టౌన్, మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, తిప్పర్తి, త్రిపురారం, నార్కట్‌పల్లి, గుర్రంపోడు, పెద్దవూర, నకిరేకల్, కట్టంగూరు.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట బ్యూరో, సూర్యాపేట, సూర్యాపేట టౌన్, ఆత్మకూర్ (ఎస్), మఠంపల్లి, మండలాల్లో విలేకరులుగా పనిచేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

### జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులు సిబ్బందికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### జిల్లా ఎస్పీ చందనా దీప్తి



నల్లగొండ జిల్లా బ్యూరో

75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువును పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, కావున మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక, పేద తేడా లేకుండా విధులను నిర్వర్తించాలని, అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థగా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంతు రావు, ఎస్.బి డిఎస్పీలు విఠల్ రెడ్డి, సోమ్ నారాయణ్ సింగ్, సైదా, శ్రీధర్ రెడ్డి, లక్ష్మినారాయణ, శ్రీనివాసులు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు మానుకోవాలి

## 4లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాల నిరసిస్తూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల అఖిలభారత పిలుపు మేరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో ట్రాక్టర్, బైక్ ర్యాలీ జిల్లా కలెక్టరేట్ నుండి ప్రారంభమై భాస్కర్ టాకీస్, పెద్ద గడియారం, రామగిరి మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం మతతత్వ విధానాలను కార్పొరేట్ విధానాలను అవలంబిస్తూ పేద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆరోపించారు భారతదేశం వెలిగిపోతుంది అచ్చేదిన్ ఆగయా, ఆత్మ నిర్భర్భారత్ మేకింగ్ ఇండియా లాంటి మోసపూరిత వాగ్దానాలు ప్రకటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు హామీ నీటి మూటగానే మిగిలిపోయిందని నల్లధనం తెచ్చి 15 లక్షలు బ్యాంకు అకౌంట్‌లో వేస్తామని జంధన్ ఖాతాలు తీయించి మోసం ఆరోపించారు. సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల జిల్లా కార్యదర్శులు తుమ్మల వీరారెడ్డి నారీ ఐలయ్య కున్ రెడ్డి నాగిరెడ్డిలు మాట్లాడుతూ పార్లమెంట్లో రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా కి 50 శాతం అదనంగా వచ్చే విధంగా కనీసం మద్దతు ధర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దుచేసి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతూ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీల కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న కుట్రలను ఛేదించాలని పట్టణ ప్రాంతాలకు ఉపాధి హామీని విస్తరించాలని 200 రోజులకు పెంచాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతులు వ్యవసాయ కార్మికులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఫిబ్రవరి 16న కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాల నిరసిస్తూ కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షత జరిగిన సభలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండా శ్రీశైలం కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ డిసిసిబి మాజీ జిల్లా వైస్ చైర్మన్ సయ్యద్ హాశం, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శంకర్ సిఐటియు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు నలపరాజు సైదులు అశోక్ రెడ్డి, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ, మధుసూదన్ రెడ్డి, మన్యం బిక్షం, గండమల్ల రాములు, రావుల రవి, ఆవురేశు మారయ్య సుంకర బోయిన వెంకన్న నకరికంటి సత్తయ్య లొడంగి ఉపేందర్ కాడింగ్ రవి, తెలకలపల్లి శ్రీను కట్ట అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు పద్మశ్రీ అవార్డు దక్కింది, కేంద్రప్రభుత్వం గురువారం రాత్రి పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ల చార్యకు తన స్వంత ఇంటిని గ్రంథాలయంగా మలచి 2 లక్షల పుస్తకాలతో గ్రంథాలయంను ఏర్పాటు చేశారు. ఆయన తన పెన్షన్ డబ్బులతో గ్రంథాలయంను నిర్వహిస్తున్నారు. అనేక రచనలు చేసిన ఆయన అభినవ పోతన, మధురకవిగా పేరొందారు. 2019లో తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ప్రతిష్టాత్మక మహాకవి దాశరథి పురస్కారంను, 2018 న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వారి విశిష్ట పురస్కారంను పొందారు. మన్‌కీ బాత్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రశంసలు అందుకున్నారు.

### రేపు ప్రసిద్ధ కవి గాయకులు రచయిత విశ్లేషకులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య రచించిన

# చదువుల కల పుస్తక ఆవిష్కరణ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : ఈనెల 28 తేదీన ప్రసిద్ధ కవి గాయకులు విశ్లేషకులు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య రచించిన, చదువుల కల, అభ్యసన వ్యాసాలు పుస్తకావిష్కరణ, ఆదివారం హైదరాబాద్‌లోని సుందర విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా ఉపకులపతి ఉస్మాని విశ్వవిద్యాలయం ఆచార్య డి.రవీందర్, విశిష్టత నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆవిష్కర్త ఆచార్య సిహెచ్.గోపాల్ రెడ్డి, ప్రధాన వక్త రిజిస్టర్ తెలంగాణ విశ్వవిద్యాలయం, ఆచార్య ఎం.యాదగిరి హాజరు అవుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలో కవులు, రచయితలు, మేధావులు, విద్యా వేత్తలు, అధ్యాపక సంఘాల నాయకులు, విద్యాసంస్థల ప్రతినిధులు హాజరవుతున్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకురాలి మృతి పార్టీకి తీరని లోటు

## మండల పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి



నూతనకల్, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇమ్మారెడ్డి మల్లారెడ్డి మాతృమూర్తి కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇమ్మారెడ్డి సొక్కమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం సొక్కమ్మ మృతి చెందగా వారి మృతదేహానికి పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య,మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళ వెంకన్న,సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీ 2 పన్నాల రమా మల్లారెడ్డి,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి, కళ్లెం కృష్ణారెడ్డి, దేవి రెడ్డి నర్సిరెడ్డి,బండపల్లి సాగర్, చురకంటి చంద్రారెడ్డి, జటంగి గణేష్ యాదవ్, బండపల్లి యాదగిరి,మాదిరెడ్డి మోహన్ రెడ్డి, ఇరుగు యాకస్వామి, నకిరేకంటి మధు, సామ ఉపేందర్ రెడ్డి,నెల్లుట్ల మహేష్, ఎండ్లపల్లి వెంకన్న, మద్దెల సురేందర్,గుండాల దేవలింగం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : భువనగిరి బైపాస్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరుగగా గాయపడిన వారిని 75వ గణతంత్ర వేడుకలను ముగించుకొని అటుగా వెళుతున్న తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తన కాన్వాయ్ నిలిపి వారిని తన ఎస్కార్ట్ పోలీస్ వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు.

# పుట్టి పెరిగిన ఊరికి సేవ చేయడం అభినందనీయం ప్రభాకర్





వలిగొండ, మేజర్‌న్యూస్ : తాము పుట్టి పెరిగిన సొంత ఊరు కోసం జిట్టబోయిన మల్లేశం పద్మ దంపతుల సౌజన్యంతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ పేర్కొన్నారు. మండల పరిధి లోని వేములకొండ గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం జిట్టబోయిన మల్లేశం పద్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కబడ్డీ క్రీడాకారులకు టీ షర్ట్‌లు లైబ్రరీకి 118 బుక్కులు పంపిణీ చేశారు. అలాగే అంబటి గంగమ్మ జ్ఞాపకార్థం 10వ వర్ధంతి సందర్భంగా ఆమె కుమారులు అంబడి సత్తయ్య, శ్రీను, గిరి సౌజన్యంతో పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు అనంతరం మల్లేశం మాట్లాడుతూ. జీవితంలో ఎంత ఎత్తు ఎదిగినా.పుట్టిన ఊరు,కన్నతల్లిని మరచిపోకూడదనే ఉద్దేశంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని పేర్కొన్నారు. కన్నతల్లితో సమానమైన సొంత గ్రామంతో అనుబంధం పేగు బంధం లాంటిదన్నారు. అలాంటి సొంత ఊరిపై ఉన్న మమకారంతో ధనార్జనే ముఖ్యం కాదని సొంత గ్రామ అభివృద్ధే లక్ష్యంగా భావించి మునుముందు కూడా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.పుట్టిన ఊరుకు మంచి చేయాలనే ఆలోచనను ప్రతి ఒక్కరూ కలిగి ఉండి,సామాజిక కార్యక్రమాలు నిర్వహించి పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడ లక్ష్మమ్మ బాలయ్య ఎంపీటీసీ సామ రాంరెడ్డి ఉప సర్పంచ్ కట్ట సత్తయ్య కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె రసూల్ పులిపలుపుల రాములు గౌడ్ ఎస్ఎంసి చైర్మన్ బత్తుల గంగారాం జిట్టబోయిన అశోక్.హరీష్. కుమార్, కృష్ణకాంత్, అంబటి అంజయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేటలో నేటి నుండి ఉర్సు ఉత్సవాలు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం మాసాయిపేటలో నేటి నుండి(శనివారం) ఉర్సు ఉత్సవాలు షురూ కానున్నాయి. మాసాయిపేటలోని హజ్రత్ సయ్యద్ యాకూబ్ షావలి దర్గాలో 27 నుండి 28 వరకు రెండు రోజుల పాటు ఉర్సు ఉత్సవాలు జరగనున్నాయి. ఉర్సు ఉత్సవాల్లో భాగంగా.. 27న గంధం, 28న దీపారాధన నిర్వహించనున్నారు. 28న సాయంత్రం చేపట్టే 'ఖావలీ' ప్రత్యేక పూజలతో ఉర్సు ఉత్సవాలు ముగియనున్నట్లు నిర్వాహకులు ఎండీ యాకూబ్ ఓ ప్రకటనలో తెలిపారు. ఆలేరు నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఆయన వెల్లడించారు.

# పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

## తాహసీల్దార్ మహేందర్ రెడ్డి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న ఖమ్మం నల్లగొండ వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకోవాలని తాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1.11. 2020 కంటే ముందు గ్రాడ్యుయేషన్ చేసిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తెలిపినారు.

# విద్యార్థి అజయ్, టీచర్ శ్రీవిద్యను అభినందించిన స్కూల్ అధ్యాపకులు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటేశ్వరనగర్, జిల్లా నల్గొండ నుంచి 9వ తరగతి విద్యార్థి తోలు అజయ్, గైడ్ టీచర్ ఎం.శ్రీవిద్య, ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ తయారుచేసిన ప్రోటో టైప్ డివైస్ పాస్కల్ విధానంలో బస్సులోనికి ఈజీగా వృద్ధులు, గర్భిణీ స్త్రీలు, కాళ్ల నొప్పులతో బాధపడేవారు, కీళ్ల నొప్పులు కలవారు ఒక మీటనొక్కగానే ప్రవేశించే విధంగా డిజైన్ తయారు చేసినారు. ఇది మొట్ట మొదట జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి సెలెక్ట్ అయింది. ఇప్పుడు రాష్ట్రస్థాయి నుంచి సౌత్ ఇండియాకి సెలెక్ట్ అయింది. స్టేట్ లెవెల్ బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా సౌత్ ఇండియా లెవెల్లో విజయవాడలో ఏర్పాటు చేసిన మూడు రోజుల ప్రదర్శనలో భాగంగా రేపటి నుంచి మూడు రోజులు జరిగే ప్రదర్శనలో ఈ యొక్క డివైస్ ప్రదర్శనలో ఉండనుంది. అందువలన ఈరోజు జరిగిన 26 జనవరి రిపబ్లిక్ దినోత్సవంలో విద్యార్థిని ఆ యొక్క గైడ్ టీచర్ని పాఠశాల యొక్క ఉపాధ్యాయుని ఉపాధ్యాయులని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్. అడపాల వాణి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్, ఎస్ఎంసి చైర్మన్ జంగయ్య, పాల్గొని ఈ విద్యార్థిని అభినందించారు. సౌత్ ఇండియా లెవెల్‌లో మన నల్గొండ జిల్లా నుంచి ఈ ఒక్క ప్రాజెక్టు మాత్రమే సెలెక్ట్ కావడం విశేషం. ఈ సందర్భంగా బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థి తోలు అజయ్ మాట్లాడుతూ వారింట్లో వారి యొక్క అమ్మమ్మ, నాన్నమ్మ వాళ్లు బస్సు ఎక్కడానికి పడే ఇబ్బందిని గుర్తించి వీరికి ఎలాగైనా ఈజీగా బస్సు ఎక్కడానికి వీలుగా ఒక పరికరాన్ని తయారు చేస్తే బాగుంటుంది అనే ఆలోచనతో ఈ పరికరాన్ని తయారు చేశాను అని చెప్పారు. ఇది వీరికి మాత్రమే కాకుండా ఈజీగా పెద్ద పెద్ద వాహనాలలోకి ఎక్కువ లగేజీలని కూడా తీసుకొని పోవడానికి ఉపయోగపడుతుంది అని చెప్పాడు. పిఆర్టియు మండల అధ్యక్షుడు హెూలీ. సుధీర్ కుమార్, తోటి విద్యార్థులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు అజయ్‌ని అభినందించారు.

# క్రిస్టల్ టౌన్ షిప్ కాలని వాసులకు బహుమతుల ప్రదానం చేసిన మజీద్ బాబా



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు దేశ భక్తిని కలిగి ఉండాలని క్రిస్టల్ టౌన్ షిప్ ,బాబా ఇన్‌ఫ్రాడెవల్‌మెంట్ అధినేత ఎంఎ మజీద్ బాబా అన్నారు. 75వ గణతంత్ర వేడుకల సందర్భంగా కాలనీ వాసులకు క్రీడా సామాగ్రిని అందజేసారు. ఈ సందర్బంగా మాటలాడుతు మన కోసం ఎంతో మంది మహనీయులు త్యాగాలను చేసారని,మన వంతు కూడ మనం దేశం కోసం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఎండి అలీం,అజాద్,ఫహీం,అరిఫ్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

(మొదటిపేజీ తరువాయి)

వసతి గృహం కొరకు 50 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో ఆసరా ఫించనల పథకంలో 2 లక్షల 10 వేల 611 మంది వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలు, కల్లు గీత, చేనేత, వికలాంగుల లబ్ధిదారులకు 53 కోట్ల 73 లక్షల 43 వేల రూపాయల పెన్షన్లు ప్రతి నెల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 99 కోట్ల 80 లక్షల రూపాయలతో నల్లగొండ నుండి ముషంపల్లి-కన్నెకల్ వయా ధర్మాపురం రోడ్డును డబల్ రోడ్డు గా మార్చుటకు నిధులు మంజూరయ్యాయన్నారు. పంచాయితీ రాజ్,ఇంజనీరింగ్ శాఖ ద్వారా బ్రిడ్జి, భవనాల, రోడ్ల మరమత్తులకు గాను జిల్లాకు 783 కోట్ల 89 లక్షల రూపాయలలు అంచనా వ్యయంతో 8 వేల 352 పనులు మంజూరయ్యాయన్నారు. జిల్లాలోని పలు పురపాలక సంఘంలో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయుటకు నిర్మాణాత్మక రీతిలో సాకారం, సూచనలు అందజేస్తున్న రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖా మాత్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, శాసన సభ్యులు అందిస్తున్న సహకారానికి జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షిస్తున్న పోలీస్ శాఖ, ప్రజలకు సత్వర న్యాయం అందిస్తున్న ప్రధాన న్యాయ మూర్తికి, వివిధ శాఖల ఉద్యోగులకు, ప్రభుత్వ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేర వేస్తున్న పత్రికా, మీడియా ప్రతినిధులకు కలెక్టర్ హరి చందన ధన్య వాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, జెడ్పి చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, వివిధ శాఖ అధికారులు పాల్గొనగా, వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.

# జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేనేటి విందు కార్యక్రమం

నల్లగొండ జిల్లా బ్యూరో







75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తేనేటి విందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి మాట్లాడుతూ 200 సంవత్సరాల పోరాటం, ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా భారత దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. భారతదేశం రాజ్యాంగ విలువలు కాపాడుతూ పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు, జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా బాలూ మాస్టర్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా అధికారులు డి.ఎం.హెచ్.ఓ డా.కొండల్ రావు తన పాటలతో ప్రత్యేక ఆకర్షణ గా నిలిచారు. ఆయన పాటలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్‌లను జిల్లా కలెక్టర్ సన్మానించారు. కార్యక్రమానికి ఎస్.పి చందనాదీప్తి, మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్ డి. ఓ రవి,రిటైర్డ్ ఐ.ఏ.ఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, డి.సి.సి అధ్యక్షులు శంకర్ నాయక్, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహెూత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 33,56,345.



## అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో

# భారత రత్న అంబేద్కర్‌కు నివాళులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రములో 75వ భారత గణతంత్ర దినోత్సవం, భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు సందర్భంగా చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం అధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత రాజ్యాంగానీ కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని అన్నారు. పెరుమాల్ల ప్రమోద్ కుమార్, ముచ్చపోతుల నరసింహ, కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్, ముచ్చపోతుల శ్రీకాంత్, బెల్లం బాలశివరాజు, పోగుల తేజ,బెరి రవీందర్, సత్తయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనుముల పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం

## దాతల సహకారంతో బహుమతులు

## వాటర్ బాటిల్స్ పంపిణీ

## ప్రధానోపాధ్యాయులుకి ఘన సన్మానం



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల ప్రాథమిక పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు జె. చంద్రుడు పతాకా విష్కరణ చేయడం మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు పోవాలని కోరారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల చొరవతో హాలియా లోని టైం స్కూల్ యాజమాన్యం మంద బ్రదర్స్ పదివేల రూపాయల విలువైన బహుమతులను విరాళంగా ఇవ్వడం జరిగింది, టి శివ మరియు సాల్మన్ రాజు ఆరువేల రూపాయల విలువైన వాటర్ బాటిల్స్ ని విరాళంగా ఇవ్వడం జరిగింది. వీరికి ప్రధానోపాధ్యాయులు గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకి భారీ స్థాయిలో బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు జై చంద్రుడు పాఠశాల అభివృద్ధికి చేసిన సేవలకు గాను గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. విద్యార్థులకు గత కొన్నేళ్లుగా నాణ్యమైన పరిశుభ్రమైన సీఎం బ్రేక్ ఫాస్ట్, రాగి జావ, మధ్యాహ్న భోజనం అందిస్తున్న వంట ఏజెన్సీ ని కూడా బహుమతులు ఇచ్చి అభినందించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్యనాథ్, నిమ్మల నిర్మలాదేవి మన్నెం వెంకటేశ్వర్లు, మంచి కంటి మధుసూదన్, కంచర్ల రజిత, మన్నెం సౌజన్య, స్వాతి, దాతలు టి శివ, సాల్మన్ రాజు, బాలకృష్ణ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు మొదలైన వారు పాల్గొన్నారు.



# ఉత్తమ అవార్డులు అందుకున్న పలువురు అధికారులు



కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్ : ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల సమయంలో విధులు సక్రమంగా నిర్వహించి ప్రభుత్వానికి మెరుగైన సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేక అవార్డును జిల్లా కేంద్రంలో కలెక్టర్ హరిచందన చేతుల మీదుగా అందించారని, మా సేవలను గుర్తించి ప్రత్యేక అవార్డును అందించినందుకు జిల్లా అధికార బృందానికి, ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తాసిల్దార్ దివ్య రెడ్డి తెలిపారు. తహసిల్దార్ దివ్య రెడ్డికి ప్రత్యేక అవార్డు వచ్చినందుకు కార్యాలయ సిబ్బంది, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, తాసిల్దార్ దివ్య రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.



కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్‌లో పోలీస్ కానిస్టేబుల్ జి.భాస్కర్ ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను భారత గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో గణతంత్రదినోత్సవ వేదికపై జిల్లా కలెక్టర్ హరిచందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ భాస్కర్‌ను కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు, పోలీస్ సిబ్బంది భాస్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**పెన్‌పహాడ్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన



పెన్ పహాడ్ మండల ఎంపీఓ దొడ్డి నరేష్ జిల్లా ఉత్తమ ఎంపీఓ అవార్డుకు ఎన్నిక కావడం జరిగింది. గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ప్రతి పనిలో తనదైన శైలిలో మండలానికి మంచి పేరుతో పాటు ప్రతి పనిలో తాను ఆదర్శంగా నిలుస్తూ పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రతి పనిని ప్రణాళిక బద్ధంగా చేస్తూ జిల్లాలో ఆదర్శ ఎంపీఓగా కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు.

**పెన్‌పహాడ్ :** గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఇంటెలిజెన్స్ విభాగంలో



ఉత్తమ ప్రతిభ కనబరిచిన గొబ్బి కిషోర్ జిల్లా అవార్డుకు ఎన్నిక కావడం జరిగింది. గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ప్రతి పనిలో తనదైన శైలిలో ప్రతి పనిలో తాను ఆదర్శంగా నిలుస్తూ ప్రణాళిక బద్ధంగా చేస్తూ జిల్లాలో కలెక్టర్ చేతుల మీదుగా శుక్రవారం అవార్డు అందుకున్నారు.

**యాదగిరిగుట్ట :** గణతంత్ర దినోత్సవ వేడుకలో యాదాద్రి దేవస్థాన ప్రోటోకాల్ ఆలయ సూపరింటెండెంట్ రాజన్ బాబు ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు కలెక్టర్, విప్ బీర్ల అయిలయ్య చేతులు మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. రాజన్ బాబు 2018వ సంవత్సరంలో ప్రశంస పత్రం అందుకోవడం విశేషం.





**నల్లగొండ జిల్లా అర్బన్‌న్యూస్ :** రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అంగర క్షకుడు ఎం.డి అంజద్ ఖాన్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో 75వ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కలెక్టర్ దాసరి హరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి చేతుల మీదుగా మంత్రి కోమటిరెడ్డి అంగరక్షకుడు ఎం.డి అంజాద్ ఖాన్ ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

**గరిడేపల్లి :** కృషి విజ్ఞాన కేంద్రం నందు సైంటిస్ట్ హార్టికల్చర్ విభాగం నందు హోమ్





సైన్స్ విభాగము నందు, సిహెచ్ నరేష్, ఎన్. సుగంధి లకు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా పేరేడ్ గ్రౌండ్లో కలెక్టర్ చేతుల మీదుగా అప్రిసేషన్ ప్రశంసా పత్రాన్ని అందు కున్నారు. గడ్డిపల్లి నందు కెవికె లో తోటిసైంటిస్టులు అధికారులు సిబ్బంది ఆనందోత్సవాలతో గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు.

**బొమ్మలరామారం :** ఘనతంత్ర్య వేడుకల సంధర్భంగా బొమ్మలరామారం పోలీస్



స్టేషన్‌కు చెందన సీనియర్ పోలీస్ కానిస్టేబుల్ ఎం. రాజుకు జిల్లా కలెక్టర్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ యాదాద్రి భువనగిరి జిల్లా చేతులమీదుగా ప్రశంసా పత్రం అందజేశారు. చోరీలు, నిందితులను చాకచక్యంగా పట్టుకున్నందుకు ఈ గౌరవం లభించిందని తెలిపారు. సంధర్భంగా బొమ్మలరామారం ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి రాజును అభినందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ జనార్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.

**నిడమనూరు :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం వేడుకల



ప్రధానోత్సవాల్లో మెడల్ స్వీకరిస్తున్న నిడమనూరు కోర్టు లైజన్ షేక్ అలీ అహ్మద్.

# ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు...

నాగారం, మేజర్‌న్యూస్ః నాగారం మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సం వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బ్రహ్మయ్య, పంచాయితీ రాజ్ ఆఫీస్ లో డిఈ కొండయ్య, మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీవో గాలి శోభారాణి, మండల వ్యవసాయ అధికారి పెందోట గణేష్,విద్యుత్ శాఖ ఆఫీస్ లో మహేంద్ర కుమార్, మహిళా సమైక్య కార్యాలయంలో శోభారాణి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హర్షవర్ధన్, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో మంచినీళ్ల మహేందర్, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వెంకట్ రాములు ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూరం మణీ వెంకన్న, వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల, డిప్యూటీ తహశీల్దార్ షాహిని బేగం, ఎంపిటిసిలు వడ్డే పరశురాములు, స్వప్న, నరేష్, మంజుల తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# లాభాల బాటలో మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం

**– పిఏసీఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి**

**– మొండి బకాయిల వసూలు వసూలు చేయుటలో సిబ్బంది సేవలు అభినందనీయం**

**– రైతుల కోసం ఎరువుల గోదాం నిర్మాణం చేపడుతాం**

**– పిఎసిఎస్ కార్యాలయంలో సీసీ కెమెరాలను వేలిముద్ర మిషన్‌ను పాలకవర్గంతో కలిసి ప్రారంభించిన చైర్మన్**

**– జిల్లా స్థాయిలో ప్రశంసలు అందుకుంటున్న మునుగోడు పిఎసిఎస్**

**– పాలకవర్గం సమావేశంలో చైర్మన్**

మునుగోడు, మేజర్‌న్యూస్ : లాభాల బాటలో మునుగోడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నడుస్తున్నది అని పిఎసిఎస్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పిఎసిఎస్ కార్యాలయంలో 75 గణతంత్ర దినోత్సవంను కరించుకొని జాతీయ జెండాను పతాకావిష్కరణ చేసినారు. అనంతరం సిబ్బంది వినియోగం కోసం సీసీ కెమెరాలు మరియు సిబ్బంది సమయపాలన పాటించుటకు వేలిముద్ర మిషలను ప్రారంభించినారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోఅయన మాట్లాడుతూ గతంలో మునుగోడు సంఘంలో ఐదు సహకార సంఘాలు ఉండేవి అన్నారు. కానీ రైతుల శ్రేయస్సు కొరకు 2005 సంవత్సరం నుండి అన్నీ సంఘములు విలీనమై సంఘం సిబ్బంది అందరూ సమిష్టిగా ఒకే ఒక్క మునుగోడు సంఘంలో పనిచేయుచున్నారని తెలిపారు. 2020 ఫిబ్రవరి నుండి సంఘం ఎన్నికల తేదీ నాటికి సంఘమునకు 230 లక్షల స్వల్పకాలకు అప్పులు, 330 లక్షల సంఘమునకు రావాల్సి ఉండేను అని తెలిపారు.గతంలో పనిచేసిన సిబ్బంది అందరూ వసూళ్ల కార్యక్రమంలో కృషి చేసినప్పటికీ వసూళ్ల ప్రగతి సాధించలేకపోయారన్నారు. 2020 ఫిబ్రవరి నుండి కొత్త పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి 2023 డిసెంబర్ నాటికి పిఎసిఎస్ సిబ్బంది పాలకవర్గం వసూలు పై దృష్టి కేంద్రీకరించి వసూళ్లకు కృషి చేసి దాదాపు స్వల్పకాలకు అప్పులు 90%, దీర్ఘకాలిక అప్పులు 60% వసూలు చేయడం జరిగిందన్నారు. 2023 డిసెంబర్ నాటికి 600 కోట్ల పంట రుణాలు, 220 కోట్ల దీర్ఘకాలిక రుణాలు కలిపి లావాదేవీలతో నడుస్తుంది అన్నారు. వసూలు చేయగా ఇప్పటివరకు వసూలు చేయగా మిగిలి ఉన్న ఎల్టీ బాకీలు 84 లక్షలు, ఓడి వాయిదా మీద ఉన్నవి ,స్వల్పకాలిక అప్పులు 26 లక్షలు ఓడి వాయిదా మీరినవి అయినప్పటికీ సంఘం ద్వారా బ్యాంకుకు బాకీ ఉన్న దీర్ఘకాలిక అప్పులను 1.30 లక్షలను పూర్తిగా చెల్లించినామన్నారు. సభ్యుల నుండి రావాల్సిన బాకీలను 84 లక్షల వసూలు చేస్తున్నట్లు సంఘం లాభాల దిశలో నడుపుట కొరకు కృషి చేస్తున్నామన్నారు. గత నాలుగు సంవత్సరాల నుండి ధాన్యం కొనుగోలు వ్యాపారం ఉద్రుతం చేసి దాదాపు కోటి రూపాయల లాభాలు గడించిమన్నారు. మండల స్థాయిలో ప్రభుత్వ భూమి సంపాదించి ఎరువుల గోదాం నిర్మాణం కొరకు సంఘం కృషి చేస్తుందన్నారు. ప్రగతి పథంలో నడిపించుట కొరకు సంఘం కార్యవర్గం కూడా కృషి చేస్తుందన్నారు. మొండిబకాయిలు వసూలు చేయుటలో మునుగోడు పిఎసిఎస్ సిబ్బంది సేవలు అభినందనీయం అన్నారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు దుబ్బా గోపాల్, జిత్తగోని యాదయ్య, మేకల మల్లయ్య, కూతాటి భిక్షమయ్య, పెరుమల్ల కృష్ణమ్మ, మార్త మోహన్ రెడ్డి, సింగం వెంకన్న ,వట్టికోటి వెంకటేశం, ఉప్పునూతల రమేష్, మాదరగొని యాదయ్య, కొంక జ్యోతి, సంఘం కార్యదర్శి పాలకూరీ సుఖేందర్, సిబ్బంది దుబ్బా పురుషోత్తం, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.





# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : కొండమల్లేపల్లి మండల కేంద్రంలో, వివిధ గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ రంగ సంస్థల ముందు, ప్రైవేటు రంగ సంస్థల ముందు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలలో, వివిధ యూనియన్ సంఘ కేంద్రాల ముందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దివ్య రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్లో సబ్ ఇన్స్‌పెక్టర్ వీరబాబు జాతీయ జెండా ఎగురవేయగా, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజు రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. కొండమల్లేపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ జాతీయ జెండా ఎగురవేయగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, పాలసీ తల్లి కరణ కేంద్రంలో ఇంచార్జ్ వెంకట రమణారెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. అంబేద్కర్ కాలనీలో టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి,జెడ్పిటిసి సలహాదారు పసునూరి యుగంధర్ రెడ్డి, కేసాని లింగారెడ్డి జెండా ఎగురవేశారు. వివిధ గ్రామ పంచాయతీలలో సర్పంచులు మువ్వన్నెల జెండాను ఎగరవేసి జెండా పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. అమరవీరులకు జోహార్లు పలుకుతూ స్మరించుకున్నారు. అంగన్వాడి కేంద్రాలలో సైతం జెండా పండుగను జరుపుకున్నారు. గ్రామపంచాయతీ కేంద్రంలో, స్థానిక చౌరస్తాలో జెండా పండుగ లో పాల్గొన్న వారిలో గ్రామ ప్రముఖులు ఎం ఏ సిరాజ్ ఖాన్, కేసాని లింగారెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, దూదిపాల వేణు రెడ్డి, దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, గంధం సురేష్, డాక్టర్ వేమన్ రెడ్డి, అందుగుల ముత్యాలు, కోట్ల జగదీశ్వర్, అందుగుల లింగయ్య, పెద్దిశెట్టి సత్యం, కొడిదల వెంకటయ్య, బొడిగె శంకర్, ఎలిమినేటి సాయి, పంచాయతీ కార్యదర్శి వీరబాబు, ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి, రైతు సహకార సంఘం సీఈఓ పల్లా తిరుపతిరెడ్డి, నీలం శ్రీనివాస్, జనార్ధన్, కైసర్ ఖాన్, శ్రీనివాస్, తదితరులు వార్డు మెంబర్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు ఇతరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** రిపబ్లిక్ డే సందర్భంగా మండల కేంద్రంలో మండంలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆయా శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం, తహసిల్దార్ లాల్ బహదూర్, జూనియర్ సివిల్ కోర్టు జడ్జి, ఏ.ప్రదీప్, అదనపు సివిల్ కోర్టు జడ్జి, ఎస్.చందన, ఎంపిడిఓ గాదె జలెందర్ రెడ్డి, జడ్పీటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, పోలీస్ సిఐ చింతా మోతీరామ్, ఎస్ఐ ఎం లక్ష్మయ్య, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఎక్సైజ్ సిఐ,నాగలత, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రహత్ ఖానం, పట్టణ సర్పంచ్ గోదాసు శిరీష పృథ్వీరాజ్, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి శాగంటి శైలజ,మండల వ్యవసాయ అధికారి ప్రద్మజా, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బుంగ సంజీవ, వెలుగు మండల అధికారి, రాంప్రసాద్, ఉపాధిహామీ మండల అధికారి పున్న వెంకటేశం, ట్రాన్స్ కో ఏడి, సిహె నరేష్ , ట్రాన్స్ ఏ ఈ జోగుల నరసింహ, మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ సర్పంచ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, ఈకార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో







75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరా, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, మండల విద్యాధికారి కార్యాలయంలో ఎంఈఓ రాములు నాయక్,పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఆశ్రిత,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ఆయా గ్రామాలలోని ప్రాథమిక, ఉన్నత, జిల్లా పరిషత్ పాఠశాలలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామపంచాయతీ కార్యాలయాలలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ప్రత్యేకించి నాగార్జున ఉన్నత పాఠశాల విద్యార్థులు అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ త్యాగ వీరుల వేషాధారణలను ధరించి ఘనంగా ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు వేసిన వేషధారణలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడలను నిర్వహించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పిటిసి కందాల దామోదర్ రెడ్డి,సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్ రెడ్డి,ఎంపీటీసీ పన్నాల రమా మల్లారెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వలిగొండ :** మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో



గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతోమంది స్వాతంత్ర సమరయోధుల త్యాగాలతో స్వాతంత్రం వచ్చిందని అంతేకాకుండా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తుచేసుకొని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగేల్లి వలి పట్టణ అధ్యక్షులు నాగేల్లి పాండు ప్రధాన కార్యదర్శి రాచమల్ల తిరుపతయ్య ఉపాధ్యక్షులు నాగేల్లి కృష్ణ కోశాధికారి నాగేల్లి నగేష్ సంఘం సభ్యులు నాగేల్లి రాములు రాచమల్ల ప్రభాకర్ కడారి దయాకర్ నాగేల్లి ప్రభాకర్ జంపాల భార్గవ్ రాచమల్ల ఉమాపతి జంపాల మధు దడిపల్లి సతీష్, వినోద్ జంపాల చంద్రయ్య రాచమల్ల మహేష్ పాల్గొన్నారు.



వలిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లాతేజ హాజరు కావడం జరిగింది. విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఎదగాలి భావితరాలకు ఆదర్శం కావాలి, క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి విద్యార్థులు క్రీడల్లో రాణించాలి విద్యా ర్థులు మంచి విలువైన విద్యని అభ్యసించాలి ప్రతి ఒక్కరు ఒకలక్ష్యం పెట్టుకొని చదవాలి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించాలి పిల్లలందరూ భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానంలో ఉంటే సంతోషపడేది తల్లితండ్రులు గురువులు కాబట్టి భవిష్యత్తులో మీరందరూ కూడా మంచి ఉన్నత స్థానంలో ఉంటారని ఆశిస్తున్నాను అదేవిధంగా పదవత రగతిలో పరీక్షలుదగ్గర పడుతున్న సమయం లో అందరికీ ఆల్ ఇన్ వన్ బుక్స్ అందించడం జరిగింది. విద్యతోపాటు క్రీడారంగంలో కూడా ముందుండాలని కబడి కోకో వాలీ బాల్ రన్నింగ్ జంపింగ్ మొదలగు ఆటలు ఆడిన వారిలో ప్రథమ ద్వితీయ బహుమతులను అందజేశారు భవిష్యత్తు లో మీ పాఠశాలకు ఎలాంటి సమస్యలున్న బాధ్యత తీసుకొని కచ్చితంగా నెరవేరుస్తానని మీకు హామీ ఇస్తున్నా అన్నాడు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల లలితా శ్రీ నివాస్ ఉప సర్పంచ్ మైసోళ్ళ మత్స్యగిరి, ప్రధానోపాధ్యాయుడు సుంకోజ్ భాస్కర్, డా క్టర్ ప్రవీణ్, బత్తుల వెంకటేశం,బత్తిని సత్య నారాయణ,సుంకోజు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. అలాగే వలిగొండ మండలం నాతాళ్ళగూడెం గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅ తిథిగా హాజరైన భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు చల్లతేజ,ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు.పాఠశాల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. సర్పంచ్ ఉలిపే మల్లేశం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఎం పీటీసీ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రిలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జరిపారు. యాదాద్రి దేవస్థానం, కొండ పైన గల ఆలయ వీఐపీ అతిథి గృహం వద్దజాతీయ జెండాకు పూజలు నిర్వహించి పతాక ఆవిష్కరణజరిపారు.ఆలయ ఈఓరామకృష్ణారావు, ఆలయఅధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఈవో, ఆలయఅధికారులతో సిబ్బందితో మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. యాదాద్రికి వచ్చే భక్తుల పట్ల, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సిబ్బందికి తెలియజేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ఆలయ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మార్వో, యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో, ఫైర్ స్టేషన్, ఎంపీడీవో, స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో, బీఆర్ఎస్ కార్యాలయం చెంత, వంగపల్లి పిఏసిఎస్ కార్యాలయం ముందు ఎన్‌డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జెండా ఎగురవేసి గణతంత్ర దినోత్సవశుభాకాంక్షలు తెలుపుకున్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా చింతపల్లి మండల కేంద్రంతో పాటు





34 గ్రామ పంచాయతీలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండూరు. భవాని పవన్ కుమార్, తహిసిల్దార్ ఆఫీస్‌లో తహిసిల్దార్ శంషుద్దీన్, పోలీస్ స్టేషన్లో ఇన్చార్జి ఎస్ఐ చంద్రారెడ్డి, ప్రభుత్వ దావకానలో డాక్టర్ శ్రీదేవి, విద్యుత్ శాఖ, వ్యవసాయ శాఖ, ఐసిడిఎస్, మాల్ వ్యవసాయ మార్కెట్, చింతపల్లి ఎస్సీ హాస్టల్, మోడల్ స్కూల్, కస్తూర్బా స్కూల్, మాల్ వెంకటేశ్వరనగర్‌లోని రెయిన్‌బో స్కూల్, శాంతిని కేతన్ స్కూల్, శ్రీ రామ స్కూల్, మండల వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, వెంకటేశ్వర, భారతి కళాశాలలు, వివిధ రకాల ఆఫీసులలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాలలో సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, ఎంపీటీసీలు ,గ్రామ పెద్దలు, విద్యార్థులు ,వివిధ పార్టీల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. సాగర్ హైవే మాల్ వెంకటేశ్వర్ నగర్ లో, అంబేద్కర్ విగ్రహం వద్ద, ఎల్ఐసి ఆఫీసులో బ్రాంచ్ మేనేజర్ గోపాలరావు, నాగార్జున గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. బ్రాంచ్ మేనేజర్ అనిల్ రెడ్డి ,అదేవిధంగా ,హెచ్ఎం డబ్ల్యు ఎస్, కృష్ణ పంపింగ్ హౌస్, మాల్ శ్రీ పగడాల కనకయ్య మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తు, పలు ప్రైవేట్ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణ చేశారు.

**తుంగతుర్తి :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సివిల్ కోర్టు యందు జడ్జి జె.ప్రశాంతి జాతీయ జెండాను ఎగరవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ యాదగిరి రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ సుధాకర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బీమ్ సింగ్. ఎంఈఓ కార్యాలయంలో బోయిన లింగయ్య. వ్యవసాయ కార్యాలయంలో ఏడి జగ్గు నాయక్, ఆబ్కారి సిఐ బాలునాయక్, జడ్పీహెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం యాకన్న తో పాటు తదితర కార్యాలలో ఎగరవేయడం జరిగింది. కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నల్లగొండ జిల్లా అర్బన్ న్యూస్ ః 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద శుక్రవారం జెండా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యాక్షుడు మిరియాల యాదగిరి చేతిల మీదుగా జెండా ఎగురవేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమానికి నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుదుకు లక్ష్మీ నారాయాణ, యువజన సంఘం జిల్లా అధ్యక్షలు మునాస ప్రసన్నకుమార్, మహిళా అధ్యక్షురాలు సింగం లక్ష్మి యాదవ్, ఉద్యోగుల సంఘం ఉపాధ్యాక్షుడు బెల్లి నాగరాజు యాదవ్, బెస్త సంఘం అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, విశ్వబ్రాహ్మణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ళ విజయ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బక్కతట్ల వెంకన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**కనగల్ ః** మండల వ్యాప్తంగా 75వ గణతంత్న దినోత్సవ వేడుకలను శుక్రవారం



ఘనంగా నిర్వహించుకున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కరీం పాషా, ఎంపీడీవో సోమ సుందర్ రెడ్డి, విద్యుత్ కార్యాలయంలో ఏఈ రాజశేఖర్ ఆచారి, కనగల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై రామకృష్ణ, నీటిపారుదల శాఖలో డిఈ సురేష్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, తోటి శ్రీనివాస్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వరూధిని, పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ బాబు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అమరేందర్ గౌడ్, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ సునీత కృష్ణయ్య గౌడ్, కార్యదర్శి ఆశ, ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కోటయ్య జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పిటిసి చెట్ల వెంకటేశం గౌడ్, నర్సింగ్ మురళిగౌడ్, గ్రంధాలయ చైర్మన్ బచ్చుగోని కిరణ్, గ్రంధాల అధికారి కుసుమ, ఏఈ శ్రీనివాస్, సూపర్డెంట్ అల్తాఫ్ మహమ్మద్, పిఎసిఎస్ డైరెక్టర్లు అంగన్వాడీ టీచర్లు, ఆ రైలు మర్రి యాదయ్య, ప్రసాదు, నాయకులు ఆఫీసుద్దీన్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, రాయలసీమ కుమార్, రాయల కృష్ణ, ఏఎస్ఐ నరసింహారెడ్డి పాల్గొన్నారు.

**తుర్కపల్లి ః** తుర్కపల్లి మండలంలోని "పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్"



లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ను చాలా వైభ వంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల క రస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ అందరికీ గణతంత్న దినోత్సవం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పడం జరిగింది. దీనిలో భాగంగా పిల్లలు వివిధ రకాల పాటలు, నృత్య ప్రదర్శన, నాటిక ప్రదర్శన ఇవ్వడం జరిగింది. పాఠశాల కరాస్పాండెంట్ పిల్లలందరికీ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు పాలు పంచుకోవడం జరిగింది.

**తిరుమలగిరి ః** మండల కేంద్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఘనంగా నిర్వహించారు. మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన 1956 జనవరి 26 దినానికి గౌరవ సూచకంగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాము. ఈ రోజున బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దయి, భారతదేశం సర్వసత్తాక,సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ ం అవతరించింది. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలలో జెండా ను ఎగురవేశారు. తాహశీల్దార్ కార్యాలయంలో, తాహశీల్దార్ పి. యాదగిరి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఖాజా అజ్గర్ అలీ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ వుక్కుర్తి సురేష్, పశువైద్యశాలలో పశు వైద్యాదికారి కేశవ్ అజ్మీర, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కొంకరి సత్యనారాయణ, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ శాగం శ్రవణ్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు కె. శ్రీనివాస్, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాలలో ఎస్ఓ కవిత, రైతు వేదిక వద్ద ఏవో జానకి రాములు, ఎస్టీ హాస్టల్ లో వార్డెన్ లక్ష్మారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భగవాన్ నాయక్, ఎంపీటీసీ రామ నరసయ్య, ఏఎస్సై భిక్షమయ్య, యాదగిరిలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**మర్రిగూడ ః** గ్రామ సర్పంచ్‌గా ఐదు సంవత్సరాల పదవీ కాలం జనవరి నెలతో



ముగుస్తుండడంతో గ్రామ పంచాయితీ కార్యదర్శులు సర్పంచ్‌లకు ఆత్మీయ సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అందుకు 75వ గణతంత్న దినోత్సవ వేడుకలు గ్రామ పంచాయితీ ఆవరణలో పండగ వాతావరణాన్ని తలపించాయి. మండల వ్యాప్తంగా మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని తమ్మడవల్లి గ్రామ పంచాయితీ కార్యద ర్శి జడిగం శిరీష స్థానిక సర్పంచ్ కొట్టం మాధవి రమేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటోలను బహుకరించారు. అంతేకాకుండా వార్డు మెంబర్లను శాలువాతో సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామ సర్పంచ్ పాలకవర్గ సభ్యులతో కలిసి కార్యదర్శి శిరీషను సన్మానించి అభినందనలు తెలిపారు. వట్టిపల్లి గ్రామ సర్పంచ్ కళ్లు స్వాతి నవీన్ రెడ్డిని పంచాయితీ కార్యదర్శి జొన్నలగడ్డ అక్షిత రెడ్డి శాలువాతో సన్మానించి మెమోంటోను అందజేశారు. కమ్మగూడ సర్పంచ్ మార్నేని నిర్మల లుర్దయ్యను పంచాయితీ కార్యదర్శి షాకీర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కొట్టాల సర్పంచ్ గంట యాదయ్యకు సంబంధించిన కార్యదర్శి వెంకటేష్ శాలువాతో సన్మానించి మెమెంటోలను అందజేశారు. మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య గౌడ్‌ను యూత్ నాయకులు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. తిరుగండ్లపల్లి గ్రామ సర్పంచ్ ఐతపాక జంగయ్యను యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. అజిలాపురం సర్పంచ్ దండేటికార్ అనసూయ అంజయ్యను యూత్ నాయకులు, ఆయా సంఘాలకు చెందిన నాయకలు శాలువాతో ఆయనను ఘనంగా సత్కరించారు.





**మోత్కూర్ ః** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంతోపాటు, మండలంలోని వివిధ గ్రామాలలో గణతంత్ర దినోత్సవం ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా, స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేయడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక సాయిబాబా కాలనీలో అంగన్ వాడి కేంద్రంలో ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు వల్లపు సమ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్, పట్టణ అధ్యక్షుడు కొణతం నరేందర్, గుండు శ్రీను, కూరెళ్ల నవీన్, రాంపాక పరశురాములు, వల్లపు శ్రీరాములు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో 75వ



గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నల్గొండ టిడిపి కార్యాలయంలో :** నల్గొండ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ




కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా నల్గొండ పార్లమెంట్ అధ్యక్షులు కసిరెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయజెండా ఎగురవేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి తుమ్మల మధుసూదన్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో నల్గొండ నియోజకవర్గ ఇంచార్జి ఎల్.వి.యాదవ్, దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు వస్కుల కృష్ణయ్య, హుజుర్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి, పార్లమెంట్ ప్రధానకార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు గౌడ్, నల్గొండ పార్లమెంట్ అధికారప్రతినిధి కూరెళ్ల విజయ్ కుమార్, నల్గొండ పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఆకునూరి సత్యనారాయణ, పార్లమెంట్ కార్యదర్శి ఎం.కె.ఐ.సిద్ధిక్, నల్గొండ పట్టణ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ ప్రధానకార్యదర్శి గోగుల నాగరాజు, నాయకులూ జంపాల చంద్రశేఖర్, మహేశ్వరం గోపాల్, దొంతినేని నర్సింహా రావు, కాంచనాపల్లి క్రాంతికుమార్, రఫీక్, తేలు రవి, తమ్మిశెట్టి రాములు, కేసరి నాగయ్య ముదిరాజ్, కస్తాల కనకరత్నం, ఏదుల నర్సింహా రావు, అండెం తిరుపతయ్య, బొంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**నిరాశ్రయుల వసతి కేంద్రంలో :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో నల్గొండ



జిల్లా నందు పట్టణ నిరస్రాయుల వసతి కేంద్రం నందు ముఖ్య అతిథులుగా విచ్చేసి జెండా ఎగరవేయడం జరిగింది. కట్టెల శివ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజుగా డ్రాఫ్టిన్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో కష్టపడి భావితరాల ప్రజల్ని దృష్టిలో ఉంచు కొని గొప్ప రాజ్యాంగాన్ని అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల శివకుమార్, పట్టణ నిరాశ్రాయుల ఆశ్రమం మేనేజర్ చిత్రం శ్రీనివాస్ కేర్ టేకర్ గన్నిపెల్లి వెంకటేశం చింత సైదులు లలిత చిత్రం ధనమ్మ పాల్గొన్నారు.

**చింతపల్లి :** చింతపల్లి మండలం చాకలి శేరిపల్లి గ్రామంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాచర్ల. శ్రీశైలం విద్యార్థులకు స్కూలు బ్యాగులు, ప్లేట్లు, కంపాక్స్, చాకుమారు,, పెన్సిల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరము స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల ఐటమ్స్ పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. శ్రీశైలంని గ్రామస్తులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీశైలం, సర్పంచి బొల్లగొని మల్లమ్మ జంగయ్య గౌడ్, ఉపసర్పంచి ఉడతల శీను, జనుకుట్ల భాష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేసగోని వెంకటయ్య, ఆకుల. శ్రీను, షమ్మీ, మద్దెల యాదమ్మ, పగడాల అలివేలు, సిద్ధగోని ఆంజనేయులు, మామిడి అంజయ్య, భోలగోని బుచ్చయ్య, మల్లయ్య, ఆకుల జగతయ్య, మాచర్ల యాదమ్మ, మామిడి మల్లేష్, వడ్డేపల్లి కార్తీక్, పగడాల రామకృష్ణ ,గడియ. శ్రావణ్ తదితరులు ఉన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేశగోని. వెంకటయ్య విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు.



# పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు సన్మానం




రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించిన సందర్భంగా, శుక్రవారం వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, గ్రామ గ్రామపంచాయతీ భవనంలో డాక్టర్ విఠలాచార్యను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి మాట్లాడుతూ విఠలాచార్య ఆలోచన విధానాలకు అనుగుణంగా తాను కూడా గ్రామానికి ఏదో చేయాలనే తపనతోనే తన సొంత నిధులతో నూతనంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టానని, గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు. డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు గ్రామ ప్రజలందరికీ తరఫున, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, గ్రామ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన కూరెళ్ళ విఠలాచార్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించిన సందర్భంగా, వెల్లంకి ఎంపిటిసి సభ్యులు తిమ్మాపురం మహేందర్ రెడ్డి విఠలాచార్యను శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు తాటిపాముల పెద్దులు, మాజీ సర్పంచ్ పున్న నర్సింహా, నాయకులు నిమ్మల మధు, గుంటోజు మధుచారి, కోంగరి జానయ్య, దేవరకొండ ఉపేంద్ర చారి, నకరకంటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్బంగా సాహిత్య విషిష్ఠ



సేవలను గుర్తించి డాక్టర్. కూరెళ్ళ విఠలాచార్యకు పద్మ శ్రీ పురస్కారం లభించిన సందర్బంగా వెల్లంకి గ్రామంలో తన స్వగృహంలో సిపియం ఆద్వర్యంలో శాలువాతో పూలమాలలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్బంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి మాట్లాడుతూ తన ఇంటినే గ్రంథాలయంగా మార్చి దేశ వ్యాప్తంగా ప్రాచుర్యం పొంది జీవితాన్నే సాహిత్యానికి అంకితమిచ్చిన డాక్టర్.కూరెళ్ళ విఠలాచార్య ఈ ప్రాంత వాసులు కావడం చాలా గర్వకారణంగా ఉందని, దేశ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ లభించడం చాలా అభినందనీయమని, మేక అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెణటయ్య, సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, గ్రంథాలయ చైర్మన్ కూరెళ్ళ నర్సింహచారి,వైస్ యంపిపి నాగటి ఉపేందర్, ఎంపిటిసి సభ్యురాలు ఎర్రోళ్ళ లక్ష్మమ్మ,నాయకులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, గాదె నరేందర్, గొర్గె సోములు,కందుల హనుమంతు, బర్ల బాబురావు, నగేష్, స్వామి, పిట్టల శ్రీనివాస్,పల్లె సత్యం పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం

నడిగూడేం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో గణ తంత్ర దినోత్సవ వేడుకల సంధర్బంగా ఎమ్ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం నిర్వహించారు. అనంతరం పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి మండల అధ్యక్షులు మిట్టగణుపుల మోషా,దున్న అభిమన్యు, మేకల వీరబాబు, పందిటి నవీన్ కుమార్,నమ్రుత్ పాల్గొన్నారు.

# డివిఆర్ వెంచర్‌లోని ప్లాట్లను ఆక్రమముగా ఆక్రమించుకున్న దయాకర్ రెడ్డి

★ ప్లాట్లను కూల్చి వ్యవసాయ క్షేత్రంగా మార్పు

★ భాధితులను భయాభ్రాంతులకు గురి చేస్తున్న దయాకర్‌రెడ్డి

★ ఆక్రమార్కుల వంత పాడుతున్న భూమి యజమాని




యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధి ః భువనగిరి మండల పరిదిలోని వడపర్తి గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబరు 503।చ।1, 507।చ।1,509।చ।1, 509।చ।2, 510,521,522,523,524, 530, 532లలో ఏర్పాటు చేసిన "డివిఆర్ వెంచర్"లోని ప్లాట్లను 121 మందిమి కొనుగొలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని అట్టి ప్లాట్ల భాధితులు తెల్పారు.కాని తమకు తెలియ కుండ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి ద్వార బోమ్మలరామారం మండలం మర్యాల గ్రామానికి చెందిన ఈదులకంటి దయాకర్ రెడ్డి అను వ్యక్తి అతని పేర పట్టా చేసుకుని,పాస్‌బుక్ కూడ పొందాడని,పాస్ బుక్ నెంబర్ టీ 300 500 30689 ,రైతు బంధు కూడ పొందుతున్నాడని,విషయం తెలుసుకుని మా ప్లాట్ల వద్దకు మేము పోతే,మమ్ములను మాజీ నక్సలైట్ పేరు చేప్పి తమను భయాభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్త పరచినారు.అట్టి ప్లాట్లను మార్చి వాటి స్ధానంలో వ్యవసాయ క్షేత్రంగా మార్చినాడని భాధితులు బత్తుల లక్ష్మి భర్త శంకర్ తెల్పారు.గతంలో అందరం తమ ప్లాట్ల దగ్గరికి పోతే ఈదులకంటి దయాకర్‌రెడ్డి అడ్డగించినాడని,మరల ఈనెల 25వ తేదిన కొంత మంది కలసి తమ ప్లాట్ల దగ్గరకు పోతుంటే రానివ్వడంలేదని ,అక్కడే తాము



ధర్నాకు దిగి అతని చర్యలకు వ్యతిరేఖంగా పోరాటం చేసినామని తెల్పారు.నేడు తమ ప్లాట్ల దగ్గరకు పోకుండ ఇనుప కంచె ఏర్పాటు చేసినాడని,అతనిపై చర్యలు తీసుకోవాలని గతంలో తాము భువనగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టినామని తెల్పారు.అదేవిధంగా దయాకర్‌రెడ్డిపై ఇటివల యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చామని,డిసిపికి కూడ ఫిర్యాదు చేసామని తెల్పారు.అతడు చేసుకున్న ఆక్రమ రిజిస్ట్రేషన్ మరియు పాసు బుక్‌ను రద్దు చేయాలని మరియు డివిఆర్ వెంచర్ యాజమాన్యం వెంకటేశ్వర రావుపైన చర్యలు తీసుకోవాలని భాధితులు తెల్పారు.ఈ ధర్నా కార్యక్రమములో భాధితులు బత్తుల లక్ష్మి,ఎస్ సుజాత,జె.ప్రభాకర్,ఎం.విజయ్య,జానకీ రాంబాబు,చంద్రశేఖర్,పి.రాజయ్య,ఎన్ స్వర్ణలత,రె.సుబాష్,పి.రమేష్,జిహెచ్.పద్మ తదితరులు పాల్గోన్నారు.వీరికి మద్దతుగా లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్,వడపర్తి గ్రామ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి,సుంధర్ నాయక్,ప్రజా ప్రతినిధుల మరియు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

# ఎమ్మెల్యే కుంభం కుమార్‌రెడ్డి విద్యార్ధులతో మాట ముచ్చట



భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడమే లక్ష్యం అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు.భువనగిరి పట్టణంలోని హుస్నాబాద్‌లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఎమ్మెల్యే కుంభం సందర్శించి వారితో మాట ముచ్చట చేసి,వారితో కలసి భోజనంను చేసారు.ఈ సందర్బంగా పాఠశాలలో విద్యార్దినిల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగ, ఎమ్మెల్యే కుంభం మాటాడుతు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని తెల్పారు.గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసారని,కాని కాంగ్రేస్ ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి,పాఠశాలలో మౌళిక వసతులను కల్పిస్తామని తెల్పారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యయులు, ఉపాధ్యాయులు, విద్యార్దినిలు తదితరులు పాల్గోన్నారు.

# గణ తంత్రం ఘనం.. వాడ వాడలా మువన్నెల రెప,రెపలు

నడిగూడెం, మేజర్‌న్యూస్ ; మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల వ్యాప్తంగా జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ వేడుకలలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగమని అన్నారు. తాసిల్దార్ హేమమాలిని, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్,పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్ అప్పారావు, వ్యవసాయ శాఖ కార్యాలయంలో రాజగోపాల్, ప్రాథమిక వ్యవసాయ పరిపత్తి సంఘం నందు చైర్మన్ పుట్టా రమేష్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సోమయ్య, జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏఈ సైదా, వెటర్నరీ వైద్యశాలలో డాక్టర్ అఖిల, మండల ప్రెస్ కబ్ల్ ఆధ్వర్యంలో దున్న శ్రీనివాస్, గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ దన విజయలక్ష్మి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్, ఆయా గ్రామాలలో గ్రామశాఖ అధ్యక్షులు బోళ్ల నర్సిరెడ్డి,తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పల్లపు శ్రీనివాస్,ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు ఏఐటీయు మండల అధ్యక్షులు పల్లేపు శ్రీనివాస్, పెయింటర్ యూనియన్ అధ్యక్షులు నోసిన రవి తమ తమ కార్యాలయాల్లో జండా ఆవిష్కరణలు చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



***హాలియా :*** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాలియా మండల తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతిపిత మహాత్మా గాంధీ. డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ చిత్రపటాలకు ఎమ్మార్వో జయశ్రీ పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి జాతీయ జెండా ఆవిష్కరించారు. ప్రజలు నాయకులు ఎంఆర్ఓ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు జండా వందనం పాడి విద్యార్థులకు పెన్నులు. నోటుబుక్కులు పంచడం జరిగినది. ఎమ్మార్వో జయశ్రీ మాట్లాడుతూ భారత గణతంత్ర దినోత్సవం భారత రాజ్యాంగం అమలులోనికి వచ్చిన రోజుగా జరుపుకుంటారు. ప్రతి సంవత్సరం జనవరి 26వ తేదీన భారత గణతంత్ర జరుపుతారు .గణతంత్రం అంటే చాలామందికి తెలియదు. గణ అంటే సమూహం. తంత్రం అంటే. సూత్రం రాయటం. గణతంత్రం అంటే. సమూహ కోసం సూత్రం రాయటం. మన భారత దేశంలో అనేకమైన జాతులు. మతాలు కలిసి ఒక్కటిగా జీవించే . మానవ సమూహం కోసం రాయబడినదే రాజ్యాంగం ప్రవేశపెట్టిన రోజునే గణతంత్ర దినోత్సవం జరుపుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రామకృష్ణారెడ్డి. ఆర్ ఐ ఎన్ శంకర్.ఎంపీ ఎస్ఓ రవీందర్ రెడ్డి. ఎంపీ ఎస్ఓ సుష్మత .జూనియర్ అసిస్టెంట్ పూర్ణచందర్రావు .ఎమ్మార్వో సిబ్బంది పాల్గొన్నారు.



***బిఆర్ఎస్ కార్యాలయంలో :*** అనుముల మండలంలోని హాలియా క్యాంప్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జెండా ఎగరవేసి మిఠాయి పంపిణీ కార్యక్రమం చేయ డం జరిగినది. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జువ్వాజి వెంకటేశ్వర్లు,పట్టణ పార్టీ అధ్యక్షులు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్ ,నల్లబోతు వెంకటయ్య, రావుల లింగయ్య, సురభి రాంబాబు, శ్రీనివాస్ రెడ్డి ,మాతంగి కాశయ్య ,దుర్గారావు, రామలింగం, సైదాచారి, ఆంజనేయులు,అశోక్ ,రంజిత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కొండమల్లేపల్లి మండలంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీ హామీలు నెరవేరుస్తాం
- ఇప్పటికే రెండు హామీలు నెరవేర్చం
- కెసిఆర్ కాలి కుండలే ఇచ్చి పోయారు
- కాంగ్రెస్ ప్రజల పక్షాన ఉంటుంది



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో జరిగేది ప్రజా పాలనని, కాంగ్రెస్ ఎప్పుడు ప్రజల పక్షాన్ని ఉంటుందని, మైనార్టీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డారని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని గ్యారెంటీగా నెరవేరుస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ప్రజల ముందే కుండ బద్దలు కొట్టినట్టు మాట్లాడేసారు. కొండమల్లేపల్లి మండల పరిధిలో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జరిపారు. ముందుగా మండల పరిధిలో వద్యా తండా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం గాజీనగర్ గ్రామపంచాయతీలు నూతనంగా నిర్మించిన పాఠశాల భవనం ప్రారబోతవం చేసి, అధికారులతో, విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అక్కడి నుండి కొలుముంతలపహాడ్ స్టేజి వద్ద విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన టైలరింగ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్‌లను అందజేసారు. మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, అక్కడి నుండి వెళ్లి ఈద్గా ప్రహరీగోడ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అనంతరం మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని జరుపుకొని అనంతరం చింతకుంట్ల గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయు కార్యక్రమములో పాల్గొన్నారు. అక్కడినుండి మండల పరిధిలోని కొర్ర తండా గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దానితోపాటు గుర్రపు తండ గ్రామంలోనూ బస్సు షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి సాయంత్రం చెన్నారం గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేసినారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దూదిపాల వేణుదర్ రెడ్డి, ఎంపీపీ రేఖ రెడ్డి, మండల కో ఆప్షన్ నెంబర్ ఎం ఏ సిరాజ్ ఖాన్, సర్పంచులు పేట రమేష్, రమావత్ రవి నాయక్, కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, డాక్టర్ వేమన్ రెడ్డి, కోట్ల జగదీశ్, అందుగుల ముత్యాలు, నీలం శ్రీనివాస్, ఏకుల సురేష్, కైసర్ ఖాన్, వరికుప్పల శ్రీను, బొడిగె శంకర్ గౌడ్, పాండు నాయక్, జహంగీర్, విలేజి డెవలప్మెంట్ సొసైటీ నిర్వాహకుడు రామ్ రెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వీరబాబు, ఇతర నాయకులు కార్యకర్తలు, ప్రముఖులు తదితరులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# పునరావాస కేంద్రంలోని పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

భువనగిరిటౌన్ మేజర్‌న్యూస్ః బస్వాపూర్ ప్రాజెక్ట్‌లో భూములు,ఇండ్లు కోల్పోయిన భూ నిర్వాసితులకు సంబంధించిన పునరావాస కేంద్రంలో జరుగుతున్న పనులను ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు.ఆర్‌ఆర్ ప్యాకేజ్‌లోని భాగంగా 5 సెక్టార్లో పనులను పరిశీలించినారు.ఈ ప్రాంతంనకు కావలసిన ఇండ్ల నిర్మాణం కోసం రిజర్వాయర్ నుండి తీసుకురావడం కావలసిన నిర్ణయాలను తీసుకున్నారు. గతంలో 2 సెక్టార్లకు కరెంట్ వసతి కలదని,మిగిలిన 3 సెక్టార్లకు కావలసిన కరెంట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెల్పారు.రైతులకు రావలసిన పరిహారం మరియు ఇండ్లు నిర్మాణం కోసం కాంట్రాక్టర్లతో మరియు అధికారులతో కలసి పరిశీలించి రాబోవు ఫిబ్రవరి కల్ల పూర్తి చేయాలని కోరారు.



# ఘణంగా 75వ ఘణతంత్ర దినోత్సవాలు

## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు - ఊరేగింపులు





డిండి ,మేజర్‌న్యూస్ ; 75వ గణతంత్ర దినోత్సవాల సందర్భంగా శుక్రవారం డిండి మండల పరదిలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రవేటు, రాజకియ పార్టీలు ఉత్సవాలు నిర్వహించాయి. వివిద పాఠశాలల విద్యార్థులు జాతీయ రహాదారిపై సాంస్కృతిక ప్రదర్శనలు, ఊరేగింపులు నిర్వహించి ప్రజలను ఆనందింపజేశారు. ఈ సందర్బంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ తిరుపతయ్య 9 గంటలకు జాతీయ జెండాను ఎగురవేశారు. అంతకు ముందు మండల పరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎమ్‌పిడిఓ దాన్యేల్, పోలీస్ స్టేషన్‌లో యస్.ఐ. సైదులు, సాంఘీక సంక్షేమ గరుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల్ పద్మ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నర్సింహ్మ,ఇరిగేషన్ సబ్‌డివిజన్ కార్యాలయంలో ఇఇ శ్రీధర్ రావు, ప్రభుత్వ పారిశ్రామిక సంస్తలో ప్రిన్సిపాల్ బి. మల్లయ్య, ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ శైలి, పవువైద్య శాలలో డాక్టర్ వెంకటయ్య, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాద్యాయులు పెంటావతి, కస్తుర్బాగాంది ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపాల లక్ష్మి, మండల పనరులు కేంద్రంలో ఎమ్ఇఓ సామ్యనాయక్, గ్రామ పంచాయితి కార్యాలయంలో గ్రామ సర్పంచ్ మేకల సాయమ్మ కాశన్న, సిపిఐ కార్యాలయంలో మండల ప్రదాన కార్యదర్శి యస్. కనకాచారి, బిఆర్‌యస్ టౌన్ అధ్యక్షులు గిరమోని శ్రీనివాసులు, కాంగ్రేస్– సీనియర్ నాయకులు పోషాలు, బాజాపా– మండల పార్టి అధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి, బియస్‌పి – వెంకటయ్య, అంద్కేర్ సంఘం వద్ద అధ్యక్షులు బోల్లే శైలేష్, చైతన్య యూత్ వద్ద అధ్యక్షులు నల్లగంతుల వెంకటయ్య, ఆర్యవైశ్య సంఘం – అధ్యక్షులు జె. మహేష్, తదితరులు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్‌పిపి మాదవరం సునిత జనార్దన్ రావు, ఎమ్‌పిటిసీలు రాదికకృష్ణ, బి. వెంకటయ్య, సిపిఐ నాయకులు టి.బుచ్చిరెడ్డి, శైలేష్, బిఆర్‌యస్ నాయకులు గిరమోని శ్రీనివాసులు, మేలక కావన్న, గుర్రం రాములు, శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రేస్ నాయకులు పోలం లక్ష్మణ్, నూకం వెంకటేశ్, ఎస్టి సేల్ మండల నాయకులు మూడావత్ బీముడు, రాజేందర్ రెడ్డి, సాయి, బాజాపా నాయకులు దేవరకొండ నియెజకవర్గ కన్వీనర్ ఎ.టి. కృష్ణ, వెంకటయ్య, తదితరులు పాల్గోన్నారు.

# ఘణతంత్ర వేడుకలకు రాజకియ పార్టిల నాయకులను ఆహ్వానించలేదని పార్టి నాయకుల నిరసనలు



డిండి, మేజర్‌న్యూస్; 75వ ఘణతంత్ర వేడుకలకు స్తానికంగా వుండే మండల నాయకులకు, ఆయా పార్టీల ప్రతినిదులకు తహసీల్దార్ కార్యాలయం నుండి ఆహ్వానం అందలేదని, కావాలని సమాచారం తహసీల్దార్ ఇవ్వలేదని బాజాపా నాయకులు ఎటి.కృష్ణ, సిపిఐ మండల నాయకులు బి.శైలేష్ , బిఆర్‌యస్ , కాంగ్రేస్ నాయకులు సైతం తహసీల్దార్ తిరుపతయ్యను నిలదీశారు. కార్యాలయంలో కావాలని నాయకులు వచ్చిన విలువ నివ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయంపై పై అదికారుకలు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ తిరుపతయ్య అక్కడే స్పందిస్తు అన్ని రాజకియ పార్టిలకు, ప్రజా ప్రతినిదులకు, పత్రికా మిత్రులకు సమాచారం ఇవ్వాలని ఆర్.ఐ ని ఆదేశించామని కాని కొందరికి అందలేదని ఇక నుండి ఆలా జర్గనివ్వమంటు వివరణ ఇచ్చారు. అయిన వారు శాంతించకుండ ఆనవాయితిగా కార్యాలయంలోని రాకుండా వెల్లడజం జర్గింది. ఏమి జర్గనుందో వేచి చుద్దామ్....

# ప్రతి నెల జీతం పేదలకోసం

## తెలంగాణ రాష్ట్ర విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రతి నెల వచ్చిన జీతాన్ని పేద ప్రజల కోసం ఖర్చు పెడతానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా శుక్రవారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆలేరు పట్టణంలోని పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. అనంతరం భువనగిరి పట్టణంలోని 75వ గణతంత్ర వేడుకల్లో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మొదటగా పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఉద్యోగరీత్యా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం విద్యార్థులుకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసి.విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు మెమోంటో అందజేసారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మొదటి నెల జీతంతో ఆలేరు నియోజకవర్గంలో ఉన్న అన్ని జడ్పిహెచ్ఎస్ పాఠశాలల విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశామని తెలిపారు. అదేవిధంగా ప్రతి నెల వచ్చే జీతంలో అదృష్ట సంఖ్య తొమ్మిది రూపాయలు ఉంచుకొని మిగతా జీతాన్ని వివిధ వర్గాల పేద ప్రజల కోసం ఉపయోగిస్తామని హామీ ఇచ్చారు.

# 48వ దివ్య జీవన మహాసభల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పట్టణంలో శుక్రవారం రెడ్డి సత్రంలో నిర్వహించిన 48వ దివ్య జీవన మహాసభల్లో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. దివ్య జీవన సంఘం వరంగల్ శాఖ సికింద్రాబాద్ శాఖ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రతిఒక్కరికి శాంతి అనేది చాలా ముఖ్యమన్నారు. జీవితంలో ఎంత సంపాదించమన్నది కాదు ఎంత ప్రశాంతగా ఉన్నామో అది ముఖ్యమన్నారు. ఈ ప్రాంతంలో ఇలాంటి సభలు జరగడం చాలా సంతోషమన్నారు. ఇలాంటి సమావేశాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మి లక్ష్మీనరసింహస్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని కోరుకున్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నిడమానూరు, మేజర్‌న్యూస్ః నిడమానూరు మండల వ్యాప్తంగా గ్రామపంచాయితీ, ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, తదితర కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కోర్టు ఎమ్మార్వో ఎండిఓ రిజిస్టర్ సహకార సంఘం తదితర కార్యాలయాలలో ఆయా శాఖల అధికారుల సమక్షంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకల అనంతరం నిడమానూరు పిఏసిఎస్ చైర్మన్ విరిగినేని అంజయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయాలలో విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

సూర్య



# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలను మండల కేంద్రంతోపాటు, మండలలోని వివిధ గ్రామాలలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహాసిల్దార్ మందడి మహేందర్ రెడ్డి, ఎంపీడీవో బాణాల శ్రీనివాస్, ఏవో కృష్ణ సందీప్, పిఎసిఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, ఏఎస్సై శ్రీరాములు, ఏపీఎం అజయ్ నాయక్, సర్పంచ్ తూముల శ్వేతసురేష్ రావు, ఏఈఓ సంధ్య, వివిధ అధికారులు, గ్రామ సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, ఏఈఓలు, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


**మునుగోడు :** మండల కేంద్రంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా



నిర్వహించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ఎం.నరేందర్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అర్.భాస్కర్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు, ఆర్ దబ్ల్యూఎస్ కార్యాలయంలో డిఇ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలో డిఇ రఘుపతి, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ కవిత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ ఎల్లయ్య ఐకెపి కార్యాలయంలో ఏపీఎం శ్రీదేవి జాతీయ జెండాను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం, సౌభ్రాతృత్వం పెంచిన ఉత్కృష్ట గ్రంథం భారత రాజ్యాంగం అని అన్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్ర మంలో ఎంపీపీ స్వామి యాదవ్, స్థానిక సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మండల పంచాయత్ అధికారి కుంభం సుమలత రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సూపరిడెంట్ మేకల విజయభాస్కర్, వెంకటరమణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ రెడ్డి, ఆర్ఐ నాగరాజు, వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్, ఏసిడిపిఓ వెంకటమ్మ, సూపర్వైజర్లు రంగమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మండల కేంద్రంలోని శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం దేశ ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, ఓబీసీ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నక్క వెంకన్న,బీసీ సెల్ మండల అధ్యక్షులు చారి, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్, మాజీ సర్పంచ్ మాధగోని రాజేష్ గౌడ్, వెంకటేష్, ప్రకాష్,గిట్టగోని యాదగిరి, మేకల మల్లయ్య, యాదవ్ సత్తయ్య,వెంకన్న, పూర్ణ మహేష్, వెంకన్న,సైదులు, పవన్, శ్రవణ్, స్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





**వలిగొండ :** 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద నూతి రమేష్ రాజ్ ఎంపీడీవో గీతారెడ్డి వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో అంజనీదేవి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ పెండ్యాల ప్రభాకర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ సింగిల్ విండో కార్యాలయం వద్ద సురకంటి వెంకట్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డాక్టర్ స్వర్ణలత వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవసరం అందరికీ ఉందన్నారు. మండల ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు వివిధ శాఖల అధికారులు రెవిన్యూ సిబ్బంది పోలీస్ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ప్రజా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరిటౌన్ :** 75వ గణతంత్ర వేడుకలను పురష్కరించుకుని భువనగిరి



మున్సిపాల్ పరిదిలోని 8వ వార్డులో వార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఆద్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్‌నగర్,సీతా నగర్, జంఖన్న గూడెం కాలనీలలో జాతీయ జెండా ఆవిష్కరించి మాటలాడుతు ప్రతి పౌరుడు జాతీయ భావంను అలవరుచుకోవాలని కోరారు.ఎంతో మంది మహనీ యుల త్యాగాల ఫలితమే నేడు మనం ప్రజా స్వామ్యదేశంలో జీవించగలుగుతు న్నామని తెల్పారు.ఈ కార్యక్రమములో నాయకులు,ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గోన్నారు.



**భువనగిరిటౌన్ :** భువనగిరి పట్టణంలోని దివ్య బాల స్కూల్‌లో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా స్కూల్ వ్యవస్దాపకులు ఫాదర్. కాట రాజులు పాల్గోన్ని జెండా ఆవిష్కరణ గావించారు.అనంతరం మాటలాడులు విద్యార్థులు దేశ భక్తి కలిగి ఉండాలని అని అన్నారు.దేశం కోసం ఎంతో మంది మహనీయులు ఎన్నో త్యాగాలు చేసారని తెల్పారు.డాక్టర్ బిఆర్ అంబెద్కర్ కృషి వలననే దేశంలో భారత రాజ్యాంగం అమలు చేయబడినదని తెల్పారు.ప్రతి పౌరుగు దేశం కోసం తన వంతుగా సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో కరస్పాండెంట్ కాట.చిన్నప్ప,ప్రిన్సిపాల్ హరికృష్ణ, ఉపాధ్యాయులు ప్రభాకర్, నరేష్, శ్రీను, మరిదాస్, మోక్ష,పిటి రాము,మహేశ్వరి తదితరులు పాల్గోన్నారు.

**భువనగిరిటౌన్ :** 75వ గణతంత్ర వేడుకలను పురష్కరించుకుని భువనగిరి పట్టణంలోని బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ జెండా ఆవిష్కరించారు. ఆనంతరం మాటలాడుతు 75 సంవత్సరాల భారతావనిలో రాజ్యాంగ స్ఫూర్తి ..ఉదయాన్ని ఇంకా ఒడిసి పట్టలేదని,పూలు మరి కొన్ని ఇంకా వికసించలేదని, అమరుల నెత్తుటి తడి సలపరుస్తూనే ఉంది, సమానత్వం, సంక్షేమము,స్వయం సమృద్ధి,స్వాతంత్ర్య అనుభూతి,ఇంకా కొంత నేలకు మిగిలే ఉన్నదని,త్యాగాల పునాధుల మీదం మనం నడుస్తున్నామని తెల్పారు.స్వాతంత్ర్యం ఒక భరోసా,గణతంత్ర ఒక భాధ్యత,ఈ దేశంలో ప్రతి పౌరునికి హక్కులే కాదు,ఈ దేశం పట్ల భాధ్యతలు కుడా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమములో నాయకులు



పడాల శ్రీనివాస్,పడమటి జగన్‌మోహన్‌రెడ్డి,సిఎన్ రెడ్డి,పాదరాజు ఉమాశంకర్ రావు, బంధారపు లింగాస్వామి,మాయ దశరధ,రత్నపురం బలరాం,పట్నం కపిల్, ఉదయగిరి విజయ్ కుమార్,శత్రు నాయక్ తదితరులు పాల్గోన్నారు.

**చివ్వెంల :** గణతంత్ర దినోత్సవం వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో తహసి




ల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ రంగారావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రచించిన భారత రాజ్యాంగం ద్వారా దేశంలో పరిపాలన జరుగుతుందని ఆయన అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ చూసిన అహింసా మార్గంలో పయనిస్తూ దేశ సమైక్యతనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమారి బాబు నాయక్, ఎంపీడీఓ నాగయ్య, ఏఈ లింగ నాయక్, ఆర్ఐలు రామారావు, వెంకట్‌రెడ్డి, టిఏ దుర్గ భవాని, ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నడిగూడెం :** మండలంలోని సిరిపురం హైస్కూల్ విద్యార్థులు సూర్యాపేట జిల్లా కేంద్రం లో పోలీస్ పేరేడ్ గ్రౌండ్స్ లొ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అంబేద్కర్‌నాటాకాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు.నత్య ప్రదర్శన కు అభినందించి జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాహుల్ హెగ్డే, డిఈఓ అశోక్ లు ప్రశాంసా పత్రాలతో పాటు అవార్డు లు అందజేసారు.ఈకార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు యలమర్తి శౌరి,ఉపాధ్యాయులు ఉమావతి,అశోక్ గౌడ్,వెంకట్ రెడ్డి,మీర్జా షాకీర్ అలీ బేగ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**మునగాల :** మండల కేంద్రం తో పాటు మండలం లొని అన్ని గ్రామాల్లొ గణ తంత్ర దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా తహసిల్దార్ కార్యాలయం లో తహసిల్దార్ ఆంజనేయులు,ఎంపిడిఓ కార్యాలయం లో ఎంపిడిఓ, పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ లోకేష్, ఎంఈఓ కార్యాలయం లో ఎంఈఓ సలీం షరీఫ్, ప్రజ స్కూల్ లొ కరస్పాండెంట్ కృష్ణ మూర్తి, పాతాక ఆవిష్కరణ లు చేసారు.పలు పాఠశాలల విద్యార్ధులు జాతీయ పతాకాల తో ర్యాలీ నిర్వహించారు.

**నల్లగొండ జిల్లా బ్యూరో:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు హేమంత్ కేశవ్ పాటిల్, జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ డీసీసీబీ చైర్మన్‌గా గొంగిడి మహేందర్ రెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : దేశంలో ఉత్తమ డీసీసీబీ చైర్మన్‌గా ఎన్నికైన ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఈ నెల 29న ఢిల్లీలో అవార్డు స్వీకరించనున్నారు. సహకార రంగంలో ఆయన చేసిన సేవలకుగానూ ఢిల్లీకి చెందిన ఇంటెలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ ఉత్తమ డీసీసీబీ చైర్మన్ గా ఎంపిక చేసింది. ఇంటెలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ ప్రతినిధులు అన్ని రంగాలతో పాటు సహకార రంగంలో ఉత్తమ సేవలను అందించిన పలు డీసీసీబీ చైర్మన్లను నామినేషన్ కు తీసుకోగా.. ఉత్తమ డీసీసీబీ చైర్మన్ గా గొంగిడి మహేందర్ రెడ్డి ఎంపికయ్యారు. సహకార రంగంలో రైతులకు రైతులకు చేసిన సేవలు, సాధించిన అచీవ్మెంట్స్ ను పరిగణనలోకి తీసుకుని మహేందర్ రెడ్డిని బెస్ట్ పర్ఫార్మ్ చైర్మన్ గా ఎంపిక చేశామని ఇంటెలెక్చువల్ పీపుల్స్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయనకు అవార్డు ప్రదానానికి సంబంధించిన లేఖను మెయిల్ చేశారు. జనవరి 29న ఢిల్లీలో ట్రోఫీ, ఎక్సలెన్స్ సర్టిఫికేట్ తో పాటు మెడల్ ప్రదానం చేయనున్నట్లు లేఖలో పేర్కొన్నారు. అవార్డు తీసుకోవడానికి ఈ నెల 29న డీసీసీబీ టీంతో కలిసి మహేందర్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు.

# ఘనంగా మెహబూబా సుభాని ఉర్సు

## పోటెత్తిన భక్తులు





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో భక్తులకు కుల మతాలకతీతంగా కొలువుతీరిన మెహబూబా సుభానీ దర్గా ఉర్సు ఉత్సవాలు నిర్వాహకులు గోపగాని వెంకటేశం, గోపగాని హుస్సేన్, గురవయ్య, సైదులు, లక్ష్మీనారాయణ, గోపగాని సందీప్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు మండలంతో పాటు వివిధ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో దర్గా ప్రాంగణం భక్తులతో పోటెత్తింది నిర్వాహకులు నేరేడుచర్ల మండలం జాన్పహాడ్ దర్గా నుండి గురువారం రాత్రే పవిత్ర గంధాన్ని తీసుకువచ్చి వారి ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం గ్రామంలో ఊరేగింపుగా గంధాన్ని భక్తుల కోలాహలంతో బాజాభజంత్రీల నడుమ దర్గా వద్దకు తీసుకురావడంతో భక్తులు ఒక్కసారిగా గంధాన్ని అందుకోవడం కోసం పెద్ద తోపులాట జరిగింది. మెహబూబా సమాధిపై పానశాల వేచి గంధాన్ని ఉంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ముజావరి షేక్ సైదులు భక్తులకు పవిత్ర గ్రంథాన్ని అందించారు. అదేవిధంగా దర్గా వద్ద వెలిసిన నాగదేవతకు మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉర్సు సందర్భంగా తినుబండారాల షాపులు అధిక సంఖ్యలో వెలిశాయి. వివిధ గ్రామాలకు మండలాలకు చెందిన భక్తులు వారి మొక్కులో భాగంగా మేకలను, కోళ్లను బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుని బంధుమిత్రులతో విందులను ఆరగించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మత్తు పానీయాలు, డ్రగ్స్, గంజాయి

## రోడ్డు ప్రమాదాల పై ప్రజలకు అవగాహన సదస్సు

## యువకులు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి నాంపల్లి సీఐ నవీన్ కుమార్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమ పెల్లి గ్రామంలో గ్రామస్తుల కోరిక మేరకు యువకులకు, విద్యార్థులకు మోటివేషన్ వక్తా సుధాకర్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రజలు మత్తు పదార్థాలకు, డ్రగ్స్‌కు, గంజాయి కి దూరంగా ఉండాలని వక్త సుధాకర్ రెడ్డి ప్రజలకు దానివల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. యువకులు మత్తుకు బానిసై తమ జీవితాలను ఖరాబ్ చేసుకోవద్దని నాంపల్లి సీఐ. నవీన్ కుమార్. సూచించారు. యువత ఒక్కసారి పోలీస్ రికార్డులకు ఎక్కితే తర్వాత చాలా బాధపడవలసి వస్తుందని ఆయన యువతను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ చంద్రారెడ్డి, పోలీస్ సిబ్బంది, కురుమ పెల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపీటీసీ ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు కట్ట మహేష్, గ్రామ ప్రజలు, గ్రామ యువకులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు. ఈ అవగాహన సదస్సు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, చింతపల్లి పోలీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు.



# ఘనంగా హజరత్ మహబూబ్ సుభాని 66వ వస్తు షరీఫ్ ఉత్సవాలు

## దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన రవిశంకర్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురంపల్లి గ్రామంలో హజ్రత్ మైబూబ్ సుభాని 66వ ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల ప్రజలు దర్గాలో ఉర్సు సందర్భంగా ప్రత్యేక ప్రార్థన చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమ్మిడి రవిశంకర్ రెడ్డి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గా కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు. దర్గా కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తాం

## – కాంగ్రెస్ శక్తి సూపర్ షి జిల్లా కోఆర్డినేటర్ శ్రావ్య సుధీర్ రెడ్డి





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పాఠశాలకు బెంచీలు పంపిణీ చేస్తామని కాంగ్రెస్ శక్తి సూపర్ షి జిల్లా కోఆర్డినేటర్ శ్రావ్య సుధీర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచానికే ఆదర్శమని అన్నారు. అనంతరం వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సొంత నిధులతో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నాయకులు సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, కవితారెడ్డి, నాగరాజు, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృాఎషి మొత్తం ప్రకృాఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృాఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆపుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్దాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడుపు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృాఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ పుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్ళు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి.